క్లుప్తంగా

ఎన్నికల ప్రచారానికి అనుమతి తప్పనిసరి



సారవకోట: అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

సారవకోట: ఎన్నికల ప్రచారానికి అనుమతి తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో ఎన్నికల కోడ్ నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై గురువారం చర్చించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారం చేసేటప్పుడు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎన్నికల కోడ్ నిర్వహణకు పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. ఎవరైతే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తారో వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రాంబాబును ఆదేశించారు. సారవకోట మండలంలోని మూగుపురంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చౌదరి లక్ష్మీనారాయణ ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు ఫిర్యాదు అందిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తొగిరి పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. నరసన్నపేట నియోజకవర్గ ఆర్వో బీపీఎస్ రామ్మోహన్‌రావు, ఎస్ఐ అప్పారావు, డీటీ మధు ఉన్నారు.

పోలింగ్ శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి..

నరసన్నపేట: రానున్న ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టామని నరసన్నపేట ఆర్వో రామ్మోహన్‌రావు అన్నారు. మండలంలోని నడగాంలో గురువారం ఓటింగ్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 2019లో తక్కువగా పోలింగ్ జరిగిన గ్రామాలను ఎన్నికల సంఘం గుర్తించిందని, దీంట్లో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించి ఓటర్లకు అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. ఓటు ఎలా వేయాలనేది ప్రజలకు వివరించామన్నారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. తహసీల్దార్ కనకారావు, డీటీ రామారావు, ఆర్ఐ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.


భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం



శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహిస్తున్న పురోహితులు

ఎల్.ఎన్.పేట: మండలంలోని చౌర్లంగిలో నిర్మించిన చౌడేశ్వరి సహిత చౌర్లంగేశ్వర స్వామి సాంగ శివాలయ ప్రతిష్ఠామహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన ప్రతిష్ఠ కార్యక్రమాలు చేపట్టారు. గురువారం శివ పార్వతుల కల్యాణం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, భక్తులకు అన్నసంతర్పణతో ముగిశాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ నిర్మాణంలో భాగంగా హిరమండలానికి చెందిన రఘుపాత్రుని శ్రీనివాస పట్నాయక్ ధ్వజస్తంభానికి ఇత్తడి తొడుగుకు రూ.2,91,000 విరాళంగా అందజేశారు. గ్రామ పురోహితులు నేతేటి రమణమూర్తి, తులగాంకు చెందిన విద్యోపాసకులు భాస్కరభట్ల దుర్గాప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్ఠలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ



ఆలయ శిఖరం వద్ద పూజలు చేస్తున్న అర్చకులు

నరసన్నపేట: మండలంలోని పారశిల్లిలో జలభవానీ సమేత కేథారేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో గురువారం ప్రారంభించారు. ఆలయ శిఖరం వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవాలు మూడు రోజులు నిర్వహిస్తామని గ్రామ కమిటీ ప్రతినిధులు తెలిపారు. గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాసుని కల్యాణం



శ్రీనివాసుడి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కొత్తూరు: మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం శ్రీనివాసుడి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా హోమాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. మానవజీవితం-భక్తి మార్గం అనే అంశంపై ప్రముఖ ప్రవచన కర్త యాలాల శ్రీనివాసరావు ప్రవచనలు చెప్పారు. ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పేటలో ప్రగతి

ఊరు మారింది



కట్యాచార్యులపేటలో జగనన్న కాలనీలో నిర్మించిన ఇళ్లు

- కట్యాచార్యులపేట పంచాయతీలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు
- గ్రామాల్లో నూతన ప్రభుత్వ భవనాలు
- సీసీ రోడ్ల నిర్మాణం

ఆమదాలవలస రూరల్: పల్లెలు ప్రగతిని సంతరించుకున్నాయి. కనీసం మట్టి రోడ్డుకు నోచుకోని పల్లె దారులు సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చెందాయి. క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించేందుకు అనువుగా అన్ని వసతులతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు ఈ ఊరుకే ఐకాన్‌గా నిలుస్తున్నాయి. ప్రతీ చిన్న అవసరానికి మండల కేంద్రాలకు పరుగులు తీసే పరిస్థితులు పోయి, ఊరు దాటకుండానే అన్ని సేవలు పొందుతున్న పరిస్థితులు గ్రామీణ ప్రజలను అబ్బురపరుస్తున్నాయి. కొత్తరూపు సంతరించుకున్న భవనాలతో పల్లె స్వరూపాన్నే మార్చేసింది. దశాబ్దాలుగా చూడలేని అభివృద్ధిని ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, స్పీకర్ తమ్మినేని సీతారాం చొరవతో జరిగింది. మండలంలో కట్యాచార్యులపేట గ్రామ పంచాయతీ పరిధిలో కట్యాచార్యులపేట, హనుమంతుపురం, హనుమంతుపురం కాలనీ గ్రామాలు ఉన్నాయి.



మోడల్‌గా తయారుచేసిన ఊర చెరువు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు

➻ మూతబడిన ప్రభుత్వ పాఠశాలను పునఃప్రారంభించడం. ➻ రూ.79 లక్షలతో గ్రామ సచివాలయం, రైతు భరోసా, ఆరోగ్య కేంద్రాల నిర్మాణం ➻ నిరుపేదలకు జగనన్న కాలనీలో 16 ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి, గృహాల నిర్మాణం. ➻ సొంత స్థలం ఉన్న 33 మంది లబ్ధిదారులకు హౌసింగ్ కాలనీ ఇళ్లు మంజూరు. ➻ గ్రామ దేవత అసిరితల్లి రచ్చబండను కలుపుతూ రూ.7 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం. ➻ శ్మశానవాటికలో రూ.2.50 లక్షలతో షెల్టర్ నిర్మాణం, కరెంట్ సౌకర్యం. ➻ సాయిబాబా గుడి వద్ద గల ఊర చెరువును మోడల్ ట్యాంక్‌గా తీర్చిదిద్దడం. ➻ కట్యాచార్యులపేట, హనుమంతుపురం గ్రామాల్లో 32 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం. ➻ హనుమంతుపురంలో రూ.8 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం. ➻ రూ.36 లక్షలతో హనుమంతుపురం కాలనీ, కట్యాచార్యులపేట గ్రామాల్లో ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు. ➻ రామమందిరం వెనుక ఉన్న బోరు బావిని పునరుద్ధరణ.



కట్యాచార్యులపేట గ్రామ సచివాలయం



గ్రామంలో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం



శ్మశాన వాటికలో నిర్మించిన షెల్టర్

జనాభా	డీబీటీ ద్వారా లబ్ధి	నాన్ డీబీటీ ద్వారా లబ్ధి
2542 మంది	రూ.6,50,87,223	రూ. 3,15,70,317

కూటమికి మిగిలేది ఓటమే



మెళియాపుట్టి: ఎమ్మెల్యే రెడ్డి శాంతిని సత్కరిస్తున్న గిరిజన నేతలు

- ఎమ్మెల్యే రెడ్డి శాంతిని సత్కరించిన గిరిజన నాయకులు

మెళియాపుట్టి: మండలంలోని గిరిజనుల పూర్తి మద్దతు ఎమ్మెల్యే రెడ్డి శాంతికే ఉందని జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, వైస్‌ఎంపీపీ ఆదినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు అనపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. పలువురు గిరిజన సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో కలిసి గురువారం పాతపట్నం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతిని సత్కరించారు. సీఎం జగన్ ప్రభంజనంలో కూటమికి ఓటమి తప్పదని, యుద్ధానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మండల కన్వీనర్ పల్లియోగి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు, సర్పంచ్‌లు గూడ వసంతకుమారి, జమ్మయ్య, భాస్కరరావు, పార్టీ నాయకులు సవర రంగారావు, సవర అడ్డియ, సవర సుభాష్, భాస్కరరావు, వెంకటేష్, రవికుమార్, బెజ్జి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించండి



మాట్లాడుతున్న ఆర్వో రామ్మోహన్‌రావు

నరసన్నపేట: రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, కార్యకర్తలు విధిగా ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని నరసన్నపేట ఆర్వో రామ్మోహన్‌రావు అన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఇంటింటా ప్రచారానికి అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో అయితే 48 గంటలు, ఆఫ్‌లైన్‌లో అయితే 24 గంటల్లోగా దరఖాస్తులు చేసుకోవాన్నారు. వాహనాలకు మైక్‌లు, పార్టీ కార్యాలయాలకు అనుమతులు తప్పనిసరి అని అన్నారు. ప్రస్తుతం ఉన్న కార్యాలయాలకు, తెరవనున్న కార్యాలయాలకు అనుమతులు ఉండాలన్నారు. సీ-విజిల్ యాప్‌ను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదుల పేరిట ఇళ్లల్లో ఉన్న నాయకుల చిత్రాలను వీఆర్వోలు తొలగిస్తున్నారని, ఇదేం పద్ధతి అని వైఎస్సార్‌సీపీ నాయకులు బగ్గ రమణయ్య, రాజాపు అప్పన్న ఆర్వో దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తగిన ఆదేశాలు ఇస్తామని ఆర్వో హామీనిచ్చారు. సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదుదారుల పేర్లు బయటకు వెళ్తున్నాయని ఆర్వో దృష్టికి తీసుకువెళ్లారు. నరసన్నపేట తహసీల్దార్ కనకారావు, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం..

బూర్జ: మండలంలోని ఓ.వి పేట ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లకు మార్చి 28 నుంచి మే 22వ తేదీ వరకు దరఖాస్తు చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 10వ తరగతిలో ఉత్తీర్ణత పొందిన వారు అర్హులన్నారు. ఓసీ, బీసీ, ఈబీసీ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150 ఫీజు చెల్లించాలన్నారు.

కేజీబీవీలో..

పోలాకి: కేజీబీవీ పాఠశాలల్లో 6వ తరగతి, ఇంటర్మీడియెట్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గంగివలస ఎస్ఓ శారద తెలిపారు. ఏప్రిల్ నెల 11లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అవకాశం ఉందన్నారు. ఇంటర్మీడియెట్‌లో బైపీసీ గ్రూప్ మాత్రమే ఉందన్నారు. తరగతికి 40 మంది వరకు ప్రవేశాలకు అవకాశం ఉందని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయిస్తామన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



కారును తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్

బూర్జ: మండలంలోని తుడ్డలి గ్రామం ప్రధాన రహదారిపై ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలు ప్రకారం గురువారం ఆమదాలవలస-పాలకొండ రోడ్డులో వాహనాలు క్షుణ్ణంగా పరిశీలించారు. ఏఈ సోమేష్, ఏఎస్సై వై.వెంకటేశ్వరరావు, సిబ్బంది ఐ.సత్యనారాయణ, యు.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరినవారితో స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన స్పీకర్ కుటుంబ సభ్యులు

ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధి 18వ వార్డులోని కొత్తవీధి, బొడ్డేపల్లి పేటకు చెందిన సుమారు 30 ముస్లిం, ఇతర కుటుంబాలు గురువారం సాయంత్రం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆయన సతీమణి వాణి, తనయుడు, పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ ఆమదాలవలసలోని వారి స్వగృహం వద్ద పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎంతోమంది పాలించారని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే సొంత కుటుంబ సభ్యులుగా తమ పిల్లల చదువులకు, తమ ఇంటి ఖర్చులకు, డ్వాక్రా ద్వారా రుణాలు, చేయూత తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు. దీంతో తాము చక్కగా బతుకుసాగిస్తున్నామని, మళ్లీ ఇలాంటి ముఖ్యమంత్రే కావాలని కోరుకుంటూ పార్టీలో చేరామన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ప్రజ శ్రేయస్సు కోరే సీఎం జగన్ అని అన్నారు. అలాంటి ముఖ్యమంత్రి మళ్లీ రాష్ట్రానికి అవసరమని, ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. పార్టీ నాయకులు మామిడి రమేష్‌కుమార్, మామిడి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ కాటాలకు సీల్ వేయించాలి

సారవకోట: రేషన్ దుకాణాలు, ఇతర దుకాణాల్లో వాడుతున్న ఎలక్ట్రానిక్ కాటాలకు ఏడాదికొకసారి సీల్ వేయించాలని తూనికలు, కొలతల ఇన్‌స్పెక్టర్ ఎ.రాజారమేష్ సూచించారు. మండలంలోని 45 రేషన్ దుకాణాల్లో వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ కాటాలకు సీల్ వేసే కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. ఎలక్ట్రానిక్ కాటాలకు ఏడాదికొకసారి, గుల్లు కాటాలకు రెండేళ్లకొకసారి సీల్ వేయించాలన్నారు. సీల్ వేసే సమయంలో కాటా పనితీరు పరిశీలించి, ఏ మాత్రం హెచ్చుతగ్గులున్నా సరి చేసి ఇవ్వనున్నట్లు తెలిపారు. సిబ్బంది భార్గవి ఉన్నారు.



సీల్ వేసిన కాటాలు పరిశీలిస్తున్న తూనికలు, కొలత ఇన్‌స్పెక్టర్

ఓటు హక్కుపై అవగాహన



పాతపట్నం: కొరసవాడలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ఓటు హక్కు వినియోగం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలి అధికారులు పిలుపునిచ్చారు. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో గురువారం అవగాహన ర్యాలీలు, మానవహారాలు చేపట్టారు. మీకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకొనేందుకు ఇదే మంచి అవకాశమన్నారు. కుటుంబ సభ్యులకు, చుట్టు పక్కల ఉన్నవారికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. వెలుగు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



నరసన్నపేట: తామరాపల్లిలో ఉపాధి వేతనదారులకు అవగాహన కల్పిస్తున్న వెలుగు ఏపీ కొండలరావు



సరుబుజ్జిలి: అలమాజీపేట ఓటు హక్కుపై అవగాహన సదస్సులో పాల్గొన్న ఓటర్లు



హిరమండలం: ధనుపురంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, మహిళలు



ఆమదాలవలస రూరల్: కుమ్మరిపేటలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



జలుమూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, పక్కన ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్

- అన్ని వర్గాల ప్రజలు సీఎం జగన్ వైపే
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేయాలని, సంక్షేమ పాలనకు అన్నివర్గాల ప్రజలు మద్దతు తెలపాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని టి.లింగాలపాడు పంచాయతీ పరిధి తలతరియా, సంతలుబైలు, ఎర్రనన్నపేట, లింగాలపాడు గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. అన్ని సర్వేలూ జగన్ సీఎం అవుతాయని చెబుతున్నాయన్నారు. ప్రస్తుత ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయన్నారు. మీరంతా పేదలకు మేలు చేసే జగనన్నకు తోడుగా నిలవాలన్నారు. ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ కూటమిగా వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను ప్రశ్నించాలన్నారు. వారికి ఓట్లు వేస్తే జన్మభూమి కమిటీలకు మళ్లీ అవకాశం ఇచ్చినట్లు అవుతుందన్నారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు జి.వి.రమణి, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, పి.రాజప్పలనాయుడు, ఎంపీటీసీ వాన సింహాచలం, పార్టీ నాయకులు వాన నాగేశ్వరరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, మండల సలహాదారుడు పైడి విఠలరావు తదితరులు పాల్గొన్నారు.



సారవకోట: ఎన్నికల ప్రచారంలో నృత్యం చేస్తున్న వృద్ధురాలు

సారవకోటలో..

సారవకోట: మండల కేంద్రం నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా ప్రారంభమైంది. సారవకోటలోని అన్ని వీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సర్పంచ్‌లు శంకరబాబు, బాడాన కృష్ణారావు, డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, పార్టీ నాయకులు యాళ్ల శ్యామసుందరరావు, నిక్కు కృష్ణారావు, కింజరాపు ధర్మారావు, రొణంకి ప్రభావతి, పల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



సరుబుజ్జిలి: పెద్దపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న చిరంజీవినాగ్

అభివృద్ధికి పట్టం కట్టండి

సరుబుజ్జిలి: రాష్ట్రంలో అన్నిరంగాలను అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ తెలిపారు. మండలంలోని పెద్దపాలెం, చినపాలెం గ్రామాల్లో సర్పంచ్ సర్దరి గురవులునాయుడు ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కావిలాపు చంద్రశేఖర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్.ఎన్.పేట: రావిచెంద్రిలో ప్రచారం నిర్వహిస్తున్న ఓం శ్రీకృష్ణ

జగనన్నకు మద్దతుగా నిలవాలి..

ఎల్.ఎన్.పేట: అన్ని వర్గాల వారి కోసం సంక్షేమ పథకాలను అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని పాతపట్నం ఎమ్మెల్యే తనయుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని రావిచెంద్రిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ముఖ్యమంత్రిగా జగనన్నను మరోసారి గెలిపించాలని కోరారు.చౌర్లంగి గ్రామంలో నిర్మించిన చాడేశ్వరి సహిత చౌర్లంగేశ్వరస్వామి సాంగ శివాలయ ప్రతిష్ఠలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పార్టీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు శిమ్మ సాంబశివరావు, కొల్ల రాము, లుకలాపు సుధీర్, లోచర్ల మల్లేశ్వరావు, కొల్ల లక్ష్మునాయుడు, కింతలి చిరంజీవి, రెడ్డి సీతారాం, తలసముద్రం శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ సంక్షేమ ప్రదాత..



మెట్టూరులో వృద్ధుడితో మాట్లాడుతున్న రెడ్డి శ్రావణకుమార్

కొత్తూరు: సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు, యువ నాయకుడు రెడ్డి శ్రావణ కుమార్ ప్రజలకు కోరారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని మండలంలోని మెట్టూరు గ్రామంలో గురువారం నిర్వహించారు. వాకర్స్‌ను, కూరగాయాలు విక్రయిస్తున్న రైతులతోపాటు పలువురితో మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతి, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, సర్పంచ్‌లు మెజ్జాడ చక్రపాణి, యర్లంకి ధర్మారావు, నాగేంద్ర, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, ప్రచార కార్యదర్శి పంకజ దాస్, పార్టీ మండల కార్యదర్శి మతం పూర్ణ, మాజీ సర్పంచ్ తిర్లంగి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు